క్లుప్తంగా

సింహవాహనంపై నృసింహుడు



నెల్లూరు సిటీ: నరసింహకొండలోని వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సింహవాహనంపై నృసింహుడు శుక్రవారం దర్శనమిచ్చారు. భక్తులు విశేషంగా హాజరయ్యారు.

కొవ్వొత్తులతో నివాళి



నెల్లూరు (టౌన్): పాకిస్థాన్ జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన సైనికుడు మురళీకృష్ణనాయక్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ విద్యార్థి జేఏసీ నేత ఆదిత్యసాయి, బీజేవైఎం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు సాంబశివారెడ్డి కోరారు. ఈ మేరకు నగరంలోని వీఆర్సీ సెంటర్‌లో మురళీకృష్ణనాయక్‌కు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. పవన్, మానీష్, జనార్దన్, హరి తదితరులు పాల్గొన్నారు.

దేశ సంక్షేమాన్ని కాంక్షిస్తూ రుద్రపారాయణం



నెల్లూరు(బృందావనం): యుద్ధ రంగంలో భారత జవాన్లు.. ప్రజల రక్షణార్థం.. శత్రువినాశనం కోసం రుద్రపారాయణాన్ని బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మూలాపేటలోని స్వర్ణలింగేశ్వరాలయంలో మహాకాళేశ్వరుడికి పూజలు చేశారు. సోమరాజుపల్లి నాగఫణిశర్మ సంకల్పం చేయించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత మిడతల రమేష్ మాట్లాడారు. పాక్ సైనికుల కాల్పుల్లో సత్యసాయి జిల్లాకు చెందిన మురళీనాయక్ అమరుడు కావడం బాధాకరమన్నారు. నేతలు పద్మావతి, నాగలక్ష్మి, లక్ష్మి, పూర్వజ, పూర్ణిమ, శిరీష, వీరరాఘవులు, చంద్ర, రంగరాజన్, ఐనకోట రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

సద్గురు కృపతో మోక్షం



లలితాసహస్రనామ స్తోత్ర పారాయణం

నెల్లూరు(బృందావనం): సద్గురు కృప మోక్ష సాధనకు మార్గమని గుంటూరు శృంగేరి విరూపాక్ష శ్రీపీఠ పీఠాధిపతి గంభీరానందభారతి ప్రవచించారు. పొగతోటలోని ఆదిశంకర ధ్యాన మందిరంలో జగద్గురు ఆదిశంకరాచార్య సంస్మరణోత్సవ సప్తాహ కార్యక్రమాన్ని చక్రాలవారి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కఠోపనిషత్తు భాష్యప్రవచనాన్ని శుక్రవారం చేపట్టారు. సామూహిక లలితా సహస్రనామ స్తోత్రం.. సౌందర్యలహరి పారాయణాన్ని లక్ష్మీకామాక్షి, మల్లవరపు రాధాలక్ష్మి, పాలేటి రాధాకుమారి, రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ములుమూడి ఉదయ్‌కుమార్‌శర్మను సత్కరించారు. చక్రాల ఆనంద్‌కుమార్, స్వామి సమయానందనాథ, యాజ్ఞీకశర్మ, మైపాడు రాజా, నాగరాజుశర్మ, నరసింహరావు, సురభి మహాలక్ష్మి తదితరులు పర్యవేక్షించారు.

విశేషాలంకారంలో మూలస్థానేశ్వరుడు



నెల్లూరు(బృందావనం): మూలాపేటలోని భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వరస్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న వసంతోత్సవాల్లో భాగంగా స్వామివారు మధుకైటభవధ అలంకారంలో శుక్రవారం దర్శనమిచ్చారు. ఉభయకర్తలుగా కనుపర్తి వెంకటసుబ్రహ్మణ్యం వ్యవహరించారు. ఈఓ అర్వభూమి వెంకటశ్రీనివాసులురెడ్డి పర్యవేక్షించారు.

In the Court of the Principal Junior Civil Judge, Nellore
O.S.No.40/2022
M/s.State Bank of India, Trunk Road, Nellore, Rep. by its Branch Manager - Plaintiff
Vs.
Sanagala Anil Kumar - Defendant
Notice to Defendant
Sanagala Anil Kumar, S/o. Sundara Raja, Residing at 26-15-189, 3rd Street, Vanamthopu, Nellore.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే 16-05-2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
దామా ధమరేశ్వర్, B.A., B.L., వాది తరపు అడ్వకేట్, నెల్లూరు

రైలు ప్రయాణం.. జాగ్రత్త

- నేరాల అదుపునకు చర్యలు
- గస్తీని కట్టుదిట్టం చేసిన రైల్వే పోలీసులు



డ్రోన్‌తో నిఘా (ఫైల్)



నేర నియంత్రణ చర్యలపై ముద్రించిన కరపత్రాలను అందజేస్తున్న రైల్వే పోలీసులు

నెల్లూరు(క్రైమ్): వేసవిలో రైళ్లలో దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నాయి. దీంతో రైల్వే పోలీస్ శాఖ అప్రమత్తమైంది. నేర నియంత్రణకు పటిష్ట చర్యలను నెల్లూరు రైల్వే డీఎస్పీ మురళీధర్ పర్యవేక్షణలో సీఐ సుధాకర్ చేపట్టారు. గస్తీని సివిల్, ఆర్పీఎఫ్ పోలీసుల సహకారంతో కట్టుదిట్టం చేశారు. అన్ని రైళ్లలో బీట్లను ఏర్పాటు చేశారు. నేరాలు అధికంగా జరిగే ప్రాంతాలపై నిఘా పెంచారు. డ్రోన్లతో నిశితంగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు, పాతనేరస్తుల కదలికలపై నిఘా పెంచారు. మరోవైపు రైల్వేస్టేషన్లు, రైళ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. నేర నియంత్రణ చర్యలపై ప్రయాణికులకు కరపత్రాలు, ప్లకార్డులతో పాటు పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా స్క్వాడ్లతో తనిఖీలు నిర్వహిస్తున్నారు. నేర నియంత్రణకు తాము చేపడుతున్న చర్యలకు సహకరించాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తున్నారు. చైతన్యంగా మెలగాలని సూచిస్తున్నారు.

అత్యవసర వేళ..

రైల్వే హెల్ప్‌లైన్: 139
పోలీస్ కంట్రోల్ రూమ్: 112
నెల్లూరు రైల్వే డీఎస్పీ: 94906 17930
సీఐ: 94406 27645
నెల్లూరు ఎస్సైలు: 94406 27644, 99496 65977
గూడూరు: 94406 27643
కావలి: 94406 27648



రైల్వేస్టేషన్లో తనిఖీలు

పాటించాల్సిన జాగ్రత్తలు..

- రైలు ప్రారంభమయ్యే సమయంలో బోగీ తలుపు వద్ద నిలిచి ఉండటంతో గొలుసులు, సెల్‌ఫోన్లను దొంగలు లాక్కెళ్లే ప్రమాదముంది. సాధ్యమైనంత వరకు ద్వారం వద్ద నిలవకూడదు.
- ప్రయాణ సమయంలో ఎక్కువ బంగారు ఆభరణాలను ధరించడం మంచిదికాదు. ఒకవేళ ధరించినా, అవి బయటకు కనిపడకుండా చూసుకోవాలి.
- డబ్బు, నగలు, గ్యాడ్జెట్లు తదితర విలువైన వస్తువులను బ్యాగ్‌లో కాకుండా లోపలి జేబుల్లో భద్రపర్చుకోవాలి.
- బ్యాగ్‌లను పక్క వారికి అప్పగించడం, రైల్లోనే వదిలేసి ప్లాట్‌ఫారంపైకి వెళ్లకూడదు.
- యాంటీ థెఫ్ట్ బ్యాగ్‌లు, తాళాలను ఉపయోగించాలి. సీటు కింద ఉన్న లగేజీకి చైన్ లాక్‌ను ఉపయోగించాలి
- నేరస్తులు సహచర ప్రయాణికుల ముసుగులో నేరాలకు పాల్పడే అవకాశం ఉంది. వీరి మాటలను ఎట్టి పరిస్థితుల్లో విశ్వసించకూడదు.
- అపరిచిత వ్యక్తులిచ్చే ఆహార పదార్థాలు, పానీయాలను తీసుకోకపోవడం మంచిది.
- రాత్రి వేళ బోగీ తలుపులు, కిటికీలను మూసుకోవాలి.
- ప్రయాణ వివరాలు లేదా ఆర్థిక పరిస్థితిపై అనవసరంగా ఇతరులకు తెలియజేయరాదు.
- అత్యవసర నంబర్లను సెల్‌ఫోన్లో ముందుగానే సేవ్ చేసుకోవాలి.

మర్యాదపూర్వకంగా..



నెల్లూరు సిటీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్‌రెడ్డిని చింతారెడ్డిపాళెంలోని ఆయన నివాసంలో పార్టీ అంగన్‌వాడీ విభాగ రాష్ట్ర కార్యదర్శి రావులపల్లి వెంకటజ్యోతి మర్యాదపూర్వకంగా శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమెను అభినందించారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు



నెల్లూరు(వీఆర్సీసెంటర్): నిత్యం పని భారంతో తలమునకలయ్యే ఆటో కార్మికుల మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని నెల్లూరు నార్త్ ట్రాఫిక్ ఎస్సై నాగరాజు పేర్కొన్నారు. మే డే సాంస్కృతిక వారోత్సవాల్లో భాగంగా ఆటో కార్మికులకు క్రికెట్ పోటీలను నగరంలోని ఎస్వీజీఎస్ కళాశాల మైదానంలో సీఐటీయూ, నెల్లూరు కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. సీఐటీయు నెల్లూరు నగరాధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, నాగేశ్వరరావు, సీపీఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, సూర్యనారాయణ, నేతలు రాజాసురేష్, మురళి, రవీంద్రబాబు, పెంచలయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కవచం శక్తి యాప్



పోస్టర్ల ఆవిష్కరణ

నెల్లూరు(అర్బన్): మహిళలకు రక్షణ కవచం శక్తి యాప్ అని మహిళా పోలీస్‌స్టేషన్ డీఎస్పీ రామారావు పేర్కొన్నారు. నగరంలోని నారాయణ మెడికల్ కళాశాలలో మహిళా విద్యార్థులకు అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. శక్తి యాప్‌తో కలిగే ఉపయోగాలపై పోస్టర్లను కళాశాల డాక్టర్లు, పోలీసులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు తమ మొబైల్ ఫోన్లలో శక్తి యాప్‌ను ఇన్‌స్టల్ చేసుకోవాలని కోరారు. మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ కృష్ణారెడ్డి, రూరల్ ఎస్సై ప్రసాద్‌రెడ్డి, శక్తి టీమ్ ఏఎస్సై సుబ్బరాజు, హెడ్ కానిస్టేబుల్ శామ్యూల్, పోలీసులు శ్రీనివాసులు, రంగయ్య, మహిళా పోలీస్ సుప్రియ, ప్రిన్సిపల్ శ్రీనివాసులురెడ్డి, వైస్ ప్రిన్సిపల్ విశ్వకుమార్, ఏఓ సందేశ్‌రాయకర్, చీఫ్ సెక్యూరిటీ అధికారి బాజీ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తర్వుల మేరకు జాబితా విడుదలకు వినతి



నెల్లూరు (టౌన్): ఉపాధ్యాయుల పదోన్నతుల జాబితాను రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు విడుదల చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సురేంద్రరెడ్డి, పిచ్చిబాబు కోరారు. ఈ మేరకు నగరంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈఓ బాలాజీరావుకు వినతిపత్రాన్ని శుక్రవారం అందజేసిన అనంతరం వారు మాట్లాడారు. జిల్లాలో తెలుగు, ఉర్దూ, ఎస్జీటీ పోస్టులను నిబంధనల మేరకు మంజూరు చేయాలని కోరారు.

పౌష్టికాహారం తప్పనిసరి



నెల్లూరు(అర్బన్): గర్భిణులు పౌష్టికాహారాన్ని తప్పక తీసుకోవాలని కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మహిళా నేత రమాదేవి పేర్కొన్నారు. చంద్రమౌళీనగర్, మహాత్మగాంధీనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. బిడ్డ పుట్టేంత వరకు పాటించాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. యూపీహెచ్‌సీ కమ్యూనిటీ ఆర్గనైజర్ వెంకటేశ్వర్లు, పీహెచ్‌పీ గౌరవాధ్యక్షుడు జయప్రకాష్, జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, సూపర్‌వైజర్ రమణి తదితరులు పాల్గొన్నారు.

నేదురుమల్లికి ఘన నివాళి



నెల్లూరు(వీఆర్సీసెంటర్): మాజీ సీఎం నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి వర్ధంతిని నగరంలోని ఇందిరాభవన్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పేదలకు దుస్తులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తలారి బాలసుధాకర్, నేతలు శేషారెడ్డి, కోటేశ్వరరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఏసునాయుడు, సుధీర్, సంజయ్‌కుమార్, ఫయాజ్, సురేష్, హుస్సేన్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల మేరకే నిర్మాణాలు



పరిశీలిస్తున్న నందన్

నెల్లూరు(బారకాసు): నగరంలో భవనాలను నిబంధనల మేరకే నిర్మించాలని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తే ఆక్యుపెన్సీ సర్టిఫికెట్‌ను జారీ చేయబోమని కమిషనర్ నందన్ స్పష్టం చేశారు. నగరంలోని ఎనిమిదో డివిజన్లో గల సీఆర్పీ డొంక, తడికలబజార్, రంగరాజపురం, రేబాలవారి వీధి, ఉస్మాన్‌సాహెబ్‌పేట, అరుంధతిపాళెం, రామచంద్రాపురం, కామాటి వారి వీధి, కేకేనగర్ మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. నూతన భవనాలకు సంబంధించిన అసెస్మెంట్లను పరిశీలించి, పట్టణ ప్రణాళిక విభాగ సిబ్బంది ద్వారా కొలతలేయించారు. నగర ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో స్వచ్ఛ నెల్లూరుకు కృషి చేస్తున్నామని చెప్పారు. డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించారు. తడికలబజార్ కూడలిలోని ప్రజా మరుగుదొడ్ల నిర్వహణను తనిఖీ చేశారు. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ఇంజినీరింగ్ విభాగ ఎస్‌ఈ రామ్మోహన్‌రావు, ఈఈ రహంతుజానీ, వెటర్నరీ వైద్యుడు మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యభిచార కేంద్రంపై దాడి

నెల్లూరు(క్రైమ్): ఇళ్ల మధ్యలో గుట్టుచప్పుడు కాకుండా నిర్వహిస్తున్న వ్యభిచార కేంద్రంపై బాలాజీనగర్ పోలీసులు దాడులు జరిపారు. వివరాలు.. ఏసీనగర్‌లో నివాసం ఉంటున్న మల్లికార్జున దంపతులు కొంతకాలంగా నెల్లూరుతో పాటు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి మహిళలను తీసుకొచ్చి వ్యభిచార కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. దీనిపై ఇన్‌స్పెక్టర్ సాంబశివరావుకు పక్కా సమాచారం గురువారం అర్ధరాత్రి అందింది. తన సిబ్బందితో కలిసి వ్యభిచార కేంద్రంపై దాడి చేశారు. మల్లికార్జున దంపతులతో పాటు ఇద్దరు విటులను అరెస్ట్ చేశారు. ఇద్దరు మహిళలను హోమ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

నెల్లూరు(వీఆర్సీసెంటర్): నగరంలోని వివిధ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా శనివారం ఉండదని నెల్లూరు టౌన్ ఈఈ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హరనాథపురం సబ్‌స్టేషన్ పరిధిలోని బలిజపాళెం, ఆకుతోట, మినీబైపాస్ రోడ్డు, గోమతినగర్, మెడికవర్ హాస్పిటల్ తదితర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని చెప్పారు.

- యనమలవారిదిన్నె సబ్‌స్టేషన్ పరిధిలోని యనమలవారిదిన్నె, పద్మావతి గ్రీన్ సిటీ, బాలాజీనగర్, పుట్టవీధి, తదితర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు.. వైఎమ్సీఏ సబ్‌స్టేషన్ పరిధిలోని అరవిందనగర్, జిల్లా కోర్టు, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని వివరించారు.
- రాజేంద్రనగర్ సబ్‌స్టేషన్ పరిధిలోని శివగిరి కాలనీ, మనుమసిద్ధినగర్, పుత్తా ఎస్టేట్స్, పొర్లుకట్ట, గుప్తా పార్క్ సెంటర్, ఈద్గామిట్ట, సంతపేట, ములుమూడి బస్టాండ్, ఖాజీపేట తదితర ప్రాంతాల్లో ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు.. రేబాలవారి సబ్‌స్టేషన్ పరిధిలోని రేబాలవారివీధి, రామ్‌నగర్, ఉస్మాన్‌సాహెబ్‌పేట, శివాలయం వీధి, పప్పులవీధి, ఉడ్‌హౌస్‌సంఘం తదితర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి 11.30 వరకు సరఫరా ఉండదని చెప్పారు.

కాశీవిశ్వనాథుడికి పూజలు



నెల్లూరు(బృందావనం): బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఉస్మాన్‌సాహెబ్‌పేటలోని అన్నపూర్ణ, విశాలాక్షి సమేత కాశీవిశ్వనాథ దేవస్థానంలో స్వామివారికి చంద్రప్రభసేవను వేడుకగా శుక్రవారం నిర్వహించారు. ఉభయకర్తలుగా ఇడుముకంటి కృష్ణారెడ్డి, రామలక్ష్మమ్మ దంపతులు వ్యవహరించారు. ఈఓ దర్గయ్య పర్యవేక్షించారు.

అండర్ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి

నెల్లూరు(బారకాసు): రైల్వే అండర్ బ్రిడ్జీల కోసం కృషి చేస్తున్నానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పలువురు అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని శుక్రవారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. కొండాయపాళెం గేట్, బీవీనగర్ వాసుల దశాబ్దాల కల నెరవేరనుందని చెప్పారు.

క్రీడాకారులకు పౌష్టికాహారం అందజేత



నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా ప్రాంగణంలో క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని ఏసీ సుబ్బారెడ్డి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అందజేశారు. దాతలుగా ఎస్సై నరసింహరావు, కాంట్రాక్టర్ ప్రసాద్‌నాయుడు వ్యవహరించారు. శంకరయ్య, వింజం రామానాయుడు, వేలూరు రంగారావు, ఏసీ స్టేడియం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాబోలు సత్యనారాయణ, స్నేహ సురేష్, కనకట్ల రఘురామ్‌ముదిరాజ్, శేగు రమేష్, అనంతరామారావు, డాక్టర్ శ్రీధర్‌రెడ్డి, సోంపల్లి రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా వైఎస్సార్సీపీ



పౌష్టికాహారాన్ని అందజేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట): పేదలకు తమ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. కోటమిట్టలోని ఫంక్షన్ హాల్లో 200 మంది చిన్నారులకు ఉచితంగా ఖత్నా కార్యక్రమాన్ని పార్టీ నేత సిద్ధిఖ్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. అనంతరం నిత్యావసర సరుకులు, పౌష్టికాహారాన్ని అందజేశారు. కార్పొరేటర్లు కరిముల్లా, వేలూరు ఉమామహేష్, పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖలీల్ అహ్మద్, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హంజా హుస్సేనీ, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మజ్జిగ జయకృష్ణారెడ్డి, ముస్లిం సంచార జాతుల విభాగ రాష్ట్ర అధ్యక్షుడు బాబాభాయ్, మలిరెడ్డి కోటారెడ్డి, అబ్దుల్ మస్తాన్, జహీద్, మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- రంగనాయకులపేటలో పార్టీ నేత సోమిశెట్టి రమేష్ కుమారుడి వివాహానికి ఎమ్మెల్సీ హాజరయ్యారు. వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలను తెలియజేశారు.

భక్తిశ్రద్ధలతో రాహుకాల పూజలు



నెల్లూరు(బృందావనం): నగరంలోని రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో చండీహోమం, రాహుకాల పూజలు, సహస్రనామార్చన, ఖడ్గమాల పూజను భక్తిశ్రద్ధలతో శుక్రవారం నిర్వహించారు. వేదపారాయణం, సంధ్యమేళం, కుంభహారతులు, పల్లకిసేవను జరిపారు. ఈఓ కోవూరు జనార్దన్‌రెడ్డి పర్యవేక్షించారు.

వీఆర్ హైస్కూల్లో పేదలకు అడ్మిషన్లు



మాట్లాడుతున్న నారాయణ

నెల్లూరు (టౌన్): వీఆర్ హైస్కూల్‌ను సరస్వతీ నిలయంగా మార్చి, ఏడాదికి వెయ్యి మందికి చొప్పున పేద పిల్లలకు అడ్మిషన్లను కల్పించనున్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. హైస్కూల్లో జరుగుతున్న ఆధునికీకరణ పనులను శుక్రవారం పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా హైస్కూల్‌ను పునఃప్రారంభించనున్నామని వెల్లడించారు. హైస్కూల్ సమీపంలో ఉన్న ఆరు నుంచి పదో తరగతి పిల్లలకు సైకిళ్లను ఉచితంగా అందజేయడంతో పాటు మిగిలిన వారికి రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నామని తెలిపారు.

అభివృద్ధిలో రాజీలేదు

నెల్లూరు సిటీ: నగరపాలక సంస్థ అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగరంలోని నారాయణ కళాశాలలో గల తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భగత్‌సింగ్ కాలనీలో శాశ్వత ఇంటి పట్టాలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. కార్పొరేషన్ పరిధిలోని డ్రైనేజీల్లో సిల్ట్‌ను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. నెల్లూరు సిటీలో ఐదు వేల మందికి శాశ్వత పట్టాలను అందజేస్తామని వెల్లడించారు. 22 ఎకరాల్లో మార్కెట్ ఏర్పాటు బాధ్యతను కార్పొరేషన్‌కు అప్పగించనున్నామని పేర్కొన్నారు. ఈ నెల 18న నిర్వహించనున్న జాబ్‌మేళాకు పది ఐటీ కంపెనీలు హాజరుకానున్నాయని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కమిషనర్ నందన్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నేతలు అనూరాధ, ధర్మవరం సుబ్బారావు, మామిడాల మధు తదితరులు పాల్గొన్నారు.

- భగత్‌సింగ్ కాలనీ వాసులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి.. ఇంటి పట్టాలిచ్చే విషయంలో మాట నిలబెట్టుకున్నానని మంత్రి నారాయణ పేర్కొన్నారు. భగత్‌సింగ్ కాలనీలో ఆయన పర్యటించారు. విజేతరెడ్డి, షఫియా తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదు

నెల్లూరు(బారకాసు): నగరపాలక సంస్థకు రావాల్సిన పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరిస్తున్నారని, పరిస్థితి ఇలాగే కొనసాగితే సహించేదిలేదని మంత్రి నారాయణ పేర్కొన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్, నుడా, రెవెన్యూ, అకౌంట్స్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. డోర్ నంబర్, ప్రాంతం, డివిజన్ల వారీగా పన్ను బకాయిల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఐదేళ్ల నుంచి బకాయిదారుల ట్రాక్ రికార్డ్‌ను పరిశీలించాలని సూచించారు. భవన నిర్మాణాలు, లేఅవుట్ల అప్రూవళ్ల వివరాలను ఆరాతీశారు. కమిషనర్ నందన్ తదితరులు పాల్గొన్నారు.